# TRAFFIC RULES AWARENESS PROGRAMME: 11.07.2024

The NSS & NCC Units in collaboration with Vijayawada City Traffic Police conducted an awareness programme on TRAFFIC RULES on 11.07.2024 at 11.00 AM. The event took place in the Vivekananda seminar Hall of the college and was presided over by Dr.V.Narayana Rao , Principal.
The **primary objective** of the awareness programme was to address the growing menace of traffic rule violations and emphasize the necessity of making people aware of the importance of adhering to traffic rules. By promoting awareness and understanding, it aimed to contribute to a safer and more orderly traffic environment .

The programme commenced with an opening address by Principal Dr.V.Narayana Rao who emphasized the significance of traffic rules and their impact on public safety. He highlighted the role of educational institutions particularly NCC & NSS in shaping responsible citizens, and expressed gratitude to the Vijayawada City Police Station for organizing such an important event.

The guest speaker Sri D.Prasad, Additional DCP delivered a comprehensive speech on the current scenario of road safety and presented statistical data and examples to underscore the gravity of the issue. The guest speaker also discussed the legal consequences of traffic rule violations and the importance of obeying traffic laws for the welfare of the community.
Sri B.Janardhan , Traffice ACP stated that when any one violate the rules the tragedy affects both the accused's and victim's families. Sri P.Ramu, Legal Services Officer, Mandal Legal Services Committee, Vijayawada explained various clauses about the Traffic Violations, Penalities, Punishments etc. KBN College NSS & NCC students participated in the programme.

NCC Student Kum. Ramya & NSS Student Mr.Prajapathi impressed the guests with their speech on Traffic and individuals responsibility. Traffic C.I.'s Sri B.Venkateswara Rao, Sri R.Surya Bhaskar also participated in the programme. KBN College Vice-Principals Dr.M.Venkateswara Rao, Dr.K.Rama Krishna Co-ordinated the programme. NSS Programme Officers Ms.P.Kalma Begum, Sri D.Pavan Kumar, Sri N.Samba Siva Rao, and KBN NCC Officer Ct.K.P.T.Vijaya Bhaskar and NSS members Smt.P.Gowthami Devi, Ms.G.Sita Ratnam etc Participated in the programme. Based on the success of this awareness programme, the following recommendations are proposed for future events:

1. Organize regular workshops and training sessions on traffic rules for NSS &NCC students, teachers, and community members.
2. Collaborate with Vijayawada city traffic police organizations to expand the reach and impact of awareness campaigns.
3. Organise community engagement programs



PHOTOS




Dr.V.Narayana Rao, Principal presided over the meeting




Sri D.Prasad, DCP, Vijayawada addressing the students




Sri P.Ramu, Legal Services Officer, Mandal Legal Services committee, Vijayawada




Sri B.Janardhan, ACP, Vijayawada addressing the students







NCC & NSS Students Response





విశాలాంధ్ర

చి, పలువురు కోరుతున్నారు. చంద్రశేఖర్, వెంపరాల అచ్చయ్య,ఉపాధ్యక్షులు గోగులగుంట రవికుమార్,నాగ

# ప్రమాదాలకు దూరంగా ఉండాలి



విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): యువతరం ట్రాఫిక్ రూల్స్‌ను దిక్కరించి ప్రమాదాల బారిన పడవద్దని, తమ విలువైన ప్రాణమాలను బలిపెట్టవద్దని విజయవాడ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (ట్రాఫిక్) డీ ప్రసాద్ అన్నారు. అన్నారు. విజయవాడ సిటీ పోలీసు, కాకరపర్తి భావనారాయణ కళాశాల, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త అధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనా కార్యక్రమాన్ని గురువారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన అడిషనల్ డీసీపీ డీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత అత్యధికంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతుందన్నారు. యువత తమ వయస్సు రీత్యా వచ్చిన ఉత్సాహంతో ట్రాఫిక్ రూల్స్‌ను పక్కనపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించటం వలన తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో 15 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువకులే అత్యధికంగా ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. దానివలన ఆ కుటుంబంలోని తల్లిదండ్రుల మనోవ్యథను ఎవరూ తీర్చలేరన్నారు. తమ కుమారుడు మరణిస్తే ఆ కుటుంబం తెరుకోవటానికి చాలా సమయం పడుతుందన్నారు. కేవలం ఆ కుటుంబమే కాకుండా యువత అభ్యున్నతిపైన అధారపడిన దేశాభివృద్ధి సైతం కుంటుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలన్నారు. తప్పనిసరిగా నాణ్యత కలిగిన హెల్మెంట్‌ను వినియోగించాలన్నారు. హెల్మెట్ వాడకపోవటం వలన సగానిపైగా మరణాలు సంభవిస్తున్నాయని గుర్తు చేశారు. మంగల లీగల్ సర్వీసెస్ కమిటీ లీగల్ సర్వీసెస్ ఆఫీసర్ పీ రాము మాట్లాడుతూ మోటారు వెహికల్‌కు సంబంధించి నూతన చట్టాలను మరింత కట్టుదిట్టం చేశారన్నారు. నిబంధనలను ఉల్లంఘించి చట్టాలను అతిక్రమిస్తే భారీ జరిమానాలను విధించటం జరుగుతుందన్నారు. అయితే జరిమానాల కన్నా విలువైన ప్రాణాలను రోడ్డు ప్రమాదాల బారిన పడి బలితీసుకోవద్దని సూచించారు. చట్టాల ఏమి చెబుతున్నది విద్యార్థులకు వివరించారు. ఏసీపీ వెస్ట్ (ట్రాఫిక్) బీ జనార్ధనరావు మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించటం ద్వారా సమాజానికి మేలు చేసినవారవుతారన్నారు. నిబంధనలను పాటించి మీకు, మీ ఎదుటి వారికి ప్రమాదాలను నివారించాలని సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. ట్రాఫిక్ సీఐలు బీ వెంకటేశ్వరరావు, ఆర్ సూర్యభాస్కర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు ఎన్ సాంబశివరావు, డీ పవన్‌కుమార్, కల్మాబేగం, ఎన్‌సీసీ ఆఫీసర్ టీ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Date: 12/07/2024, Edition: 100(Krishna), Page: 2
Source : https://epaper.visalaandhra.com/

ఆంధ్రప్రభ



# యువత ప్రమాదాలకు దూరంగా ఉండాలి

## ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన



వన్ టౌన్, జూలై 11(ప్రభ న్యూస్) : యువతరం ట్రాఫిక్ రూల్స్ ను దిక్కరించి ప్రమాదాల బారిన పడివద్దని, తమ విలువైన ప్రాణాలను బలిపెట్టవద్దని విజయవాడ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (ట్రాఫిక్ ) డీ ప్రసాద్ అన్నారు. విజయవాడ సిటీ పోలీసు కాకరపర్తి భవనారాయణ కళాశాల మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని గురువారం ఆ కళాశాల ప్రాంగణంలోనిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ డీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్టంలో యువత అత్యదికంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతుందన్నారు. యువత తమ వయస్సు రీత్యా వచ్చిన ఉత్సాహంతో ట్రాఫిక్ రూల్స్‌ను పక్కనపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించటం వలన తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో 15 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువకులే అత్యదికంగా ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని చెప్పారు. దానివలన ఆ కుటుంబంలోని తల్లిదండ్రుల మనోవ్యధను ఎవరూ తీర్చలేరన్నారు. తమ కుమారుడు మరణిస్తే ఆ కుటుంబం తెరుకోవటానికి చాలా సమయం పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలన్నారు. తప్పనిసరిగా నాణ్యత కలిగిన హెల్మెంట్‌ను వినియోగించాలన్నారు. హెల్మెట్ వాడకపోవటం వలన సగానిపైగా మరణాలు సంభవిస్తున్నాయని గుర్తు చేశారు. నిబంధనలను పాటించి మీకు, మీ ఎదుటి వారికి ప్రమాదాలను నివారించాలని సూచించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అధ్యక్షత వహించారు. ట్రాఫిక్ సీఐలు బీ వెంకటేశ్వరరావు, ఆర్ సూర్యభాస్కర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు ఎన్ సాంబశివరావు, డీ పవన్‌కుమార్, కల్మాబేగం, ఎన్‌సీసీ ఆఫీసర్ టీ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

12/07/2024 | Vijayawada | Page : 11
Source : http://epaper.prabhanews.com/